జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
## కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
బుధవారం 5-6-2024 పేజీలు : 4

జమ్మికుంట,జూన్4( ప్రజా జ్యోతి):
కరీంనగర్ పార్లమెంట్ ఎన్నికలలో బండి సంజయ్ ఆల్ టైం రికార్డ్ మెజారిటీ విజయం సాధించారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ ఎంపీ వినోద్ కుమార్ పేరిట ఉన్న అత్యధిక రికార్డును బ్రేక్ చేశారు. 2006 ఉపఎన్నికలో 2 లక్షల 1 వేయి 582 ఓట్ల ఆధిక్యంతో కేసీఆర్ విజయం సాధించారు. 2014లో వినోద్ కు 2 లక్షల 5 వేల 7 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో 2 లక్షల 25 వేల 209 ఓట్ల మెజారిటీతో బండి సంజయ్ రికార్డు కొల్లగొట్టారు.మంగళవారం లోక్ సభ ఎన్నికల కౌంటింగ్ ప్రారంభమైన మొదటి రౌండ్ నుంచి బీజేపీ స్పష్టమైన మెజార్టీ కనబరుస్తూ వచ్చింది.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్3లక్షల59వేల907 రెండవ స్థానంలో, బీఆర్ఎస్ అభ్యర్థి బి. వినోద్ కుమార్ 2 లక్షల82వేల163 ఓట్లతో మూడవ స్థానంలో వెనకంజలో ఉన్నారు. దీనితో బండి సంజయ్ రెండోసారి కరీంనగర్ పార్లమెంట్ భారీ మెజార్టీతో విజయం సాధించి ఎంపీ గా గెలిచారు....రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ హవా వీస్తుంటే కరీంనగర్ పార్లమెంట్ ఏడు అసెంబ్లీ సేగ్మెంట్ల లో ఏ ఒక్క బిజెపి ఎమ్మెల్యే లేకపోయినప్పటికీ కరీంనగర్ లో కమలం వికసించింది. బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్,కరీంనగర్ ఎమ్మెల్యే గంగూల కమలాకర్,హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కరీంనగర్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కోసం అహర్నిశలు పనిచేసినప్పటికీ, వారితో పాటు కాంగ్రెస్ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్,
వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, మానకొండూర్ ఎమ్మెల్యే కవంపల్లి సత్యనారాయణ, హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ లాంటి యోధన యోధులు కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వెలిశాల రాజేందర్ రావు కోసం పనిచేసినప్పటికీ ఏడు నియోజకవర్గాల్లో బిజెపి ఎమ్మెల్యే లేకపోయినప్పటికీ కార్యకర్తలనే నమ్ముకొని బిజెపి కేంద్రంలో ప్రవేశపెట్టిన పథకాలని ప్రజల్లోకి కార్యకర్తలు ఇంటింటికి తీసుకెళ్లి వివరించడంతో బండి సంజయ్ గెలుపు సులభతరం అయింది... అందరి అంచనాలు తలకిందులు చేస్తూ పార్లమెంట్ ఎన్నికల్లో ఫలితాలు వెలుపడ్డాయి. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో హుజురాబాద్

మిగతా 2లో...

# రికార్డ్ బ్రేక్



- భారీ మెజార్టీతో కరీంనగర్ ఎంపీ గా బండి గెలుపు - ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లల్లో మొదటి స్థానంలో బిజెపి
- కొనసాగిన నరేంద్ర మోడీ హవా - పనిచేసిన అయోధ్య రామమందిరం అక్షింతలు - 2లక్షల25వేల209ఓట్లతో బండి గెలుపు
- బండి సంజయ్ కు సర్టిఫికెట్ అందజేసిన జిల్లా కలెక్టర్ - సంబరాలు చేసుకున్న బిజెపి శ్రేణులు

# బీఆర్ఎస్‌కు తగ్గిన ఓట్లు



**హుజూరాబాద్, జూన్ 4:** హుజూరాబాద్ నియోజవకర్గ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎ స్ పార్టీకి అధిక్యం రాగా, పార్లమెంట్ ఎన్నికల్లో మూడో స్థానానికి వెళ్లింది. గత అసెం బ్లీ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డికి 80,333, బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు 63,460, కాంగ్రెస్ అభ్యర్థి వొడితెల ప్రణవ్‌కు 53,867 ఓట్లు వచ్చాయి. ఈ సారి మాత్రం బీఆర్ఎస్ ఓట్లు బాగా చీలాయి. అసెంబ్లీ కంటే పార్లమెంట్‌లో 32,954 ఓట్లు బీఆర్ఎస్‌కు తగ్గాయి. అసెంబ్లీలో రెండో స్థానంలో ఉన్న బీజేపీ పార్లమెంట్ ఎన్నికల్లో మొదటి స్థానంలో నిలిచింది.

**బీజేపీకి మెజార్టీ..**

హుజూరాబాద్ నియోజకవర్గంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్‌కు ఈ ప్రాంత ప్రజలు మెజార్టీని కట్టబెట్టారు. రెండో స్థానంలో కాంగ్రెస్ నిలిచింది. మూ డో స్థానంలో బీఆర్ఎస్ పార్టీ నిలిచింది. హుజూరాబాద్ నియోజకవర్గంలో 2,50,4 29ఓటర్లు ఉన్నారు. 1,84,858మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇం దులో బీజేపీ అభ్యర్థి బండి సంజయ్‌కుమార్‌కు 73,280 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థి వెలిచాల రాజేందర్‌రావుకు 50,306, బీఆర్ఎస్ అభ్యర్థి బోయినపల్లి వినోద్‌కుమార్‌కు 47,379 ఓట్లు వచ్చాయి. హుజూరాబాద్ నియోజకవర్గం నుంచి బండి సంజయ్ కుమార్‌కు 25,901ఓట్ల లీడ్ వచ్చింది. పార్లమెంట్ ఎన్నికల కోసం జమ్మికుంటలో కాంగ్రెస్ అభ్యర్థి కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వినోద్ కుమార్‌కు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌లు ప్రచారం చేసినా బండి సంజయ్ వైపే నియోజకవర్గ ప్రజలు మొగ్గు చూపారు. చొప్పదండి: చొప్పదండి నియోజకవర్గంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్‌కు పోలైన ఓట్లలో 54శాతం లభించాయి. సెగ్మెట్‌లో పోస్టల్ బలెట్లతో కలిపి మొత్తం 1,76,165 ఓట్లు పొలయ్యాయి.

# జమ్మికుంట ఆర్యవైశ్య సంఘ పట్టణ అధ్యక్షుడి హఠాత్ మరణం

**గుండా తిరుపతయ్య కు ఘన నివాళి,**
**అంతిమయాత్రలో పాడే మోయడానికి పోటిబడ్డ ఆత్మీయులెందరో**



**జమ్మికుంట,జూన్4( ప్రజా జ్యోతి):** జమ్మికుంట పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు గుండా తిరుపతయ్య సోమవారం సాయంత్రం గుండెపోటుతో హఠాత్ మరణం చెందగా మంగళవారం ఆయన పార్దేవ దేహానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించి, తన అంతిమయాత్రలో పాల్గొని ప్రముఖ ఆర్టిస్ట్ అంబాల ప్రభాకర్‌పాడమోసి కన్నీటి వీడ్కోలు పలికారు..ఈ సందర్భంగా అంబాల ప్రభాకర్ మాట్లాడుతూ గుండా తిరుపతయ్య నాలుగు దశబ్ద కాలంలో కులాలకు, మత మతాలకు సబ్బంధ వర్గాలతో సోదర భావంతో, ప్రేమగా పలకరిస్తూ హఠాత్ మరణం చెందిన ఆర్యవైశ్య సమాజానికే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు తీరనిలోటని అన్నారు.తన దయనంతనే జీవితంలో తనకోసం కాకుండా ఆర్యవైశ్య కులంలో ఎవరికి ఆపద వచ్చిన నేనున్నానంటూ వెళ్ళు వల్ల ఆపద అవసరం తీరేదాకా వెన్నంటు ఉండే గొప్ప మానవత వాది అని అభివర్ణిస్తూ ఆయన్ని కోల్పోవడం దురదృష్టకరమని అన్నారు.ఆయన మరణ వార్తను తెలుసుకొని సకలజనులు తండోప తండాలుగా వారి ఇంటికి చేరుకొని అంతిమ యాత్రలో పాల్గొని ఆయన పాడే పోయడానికి ఆత్మీయులుసుమారు రెండు కిలో మీటర్లు పోటీ పడ్డారు..అంతిమ యాత్రలో జమ్మికుంట మాజీ చైర్మెన్ శీలం శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు టంగుటూరి రాజ్ కుమార్ తో పాటు భారీ సంఖ్యలో ఆయన అభిమానులు పాల్గొన్నారు..

## గడ్డం వంశి కృష్ణకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాము : ఎం ఎల్ ఎ మక్కన్ సింగ్

**ప్రజాజ్యోతి ప్రతినిధి పెద్దపల్లి జూన్ 04**



రామగుండం నియోజకవర్గం పెద్దపల్లి జిల్లా పెద్దపెల్లి ఎంపీ స్థానం కాంగ్రెస్ హస్తగతం, లక్షకు పైగా మెజారిటీతో భారీ విజయ%శ%తో గడ్డం వంశీకృష్ణ గెలుపు లక్షకు పైగా మెజారిటీతో గడ్డం వంశీకృష్ణను గెలిపించుకుని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాం – రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ వంశీకృష్ణ గెలుపును ప్రకటించడంతో ఎమ్మెల్యేలు మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్, గడ్డం వివేక్, విజయరమణ విజయనాధంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రాజన్న న్యూస్, మంచిర్యాల:– ఈ నెల 13వ తారీకున జరిగిన పార్లమెంటరీ ఎన్నికలలో భాగంగా పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో ఎంపీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి గడ్డం వంశీకృష్ణ ఈరోజు ప్రకటించిన ఎన్నికల ఫలితాల్లో సుమారుగా 1లక్ష 31వేల ఓట్ల మెజారిటీతో భారీ విజయాన్ని నమోదు చేయడం జరిగినది.రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గ నుండే కాకుండా మంత్రి వర్యులు శ్రీధర్ బాబు నేతృత్వంలో లిగౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిశా నిర్దేశంలో మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూరు, ధర్మపురి, మంథని, పెద్దపెల్లి నియోజకవర్గంలో విస్తృత ప్రచారం చేసినటువంటి సందర్భంలో రామగుండం పారిశ్రామిక ప్రాంతం నుంచి ఇటు సింగరేణి కార్మికులు అటు ఎన్టిపిసి కార్మికులు కార్మిక క్షేత్రంలో ఉన్న కార్మికులందరూ అలాగే నియోజకవర్గంలో ఉన్న కర్షకులు వ్యాపారస్తులు విద్యార్థులు రైతులు ప్రతి ఒక్కరూ సహకరించడం వల్లే ఇవాళ ముందస్తుగా అనుకున్న విధంగానే లక్షకు పైగా ఓట్ల మెజారిటీతో గెలిపించుకుంటామని ప్రకటించిన సందర్భంలో ఈరోజు లక్షకు పైగా సుమారుగా 1లక్ష, 31వేల పైచిలుకు ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో పాటు గడ్డం వంశీకృష్

## పవన్ ఎమ్మెల్యే గెలుపు తో జమ్మికుంట లో అభిమానుల సంబరాలు



జమ్మికుంట, జూన్ 04( ప్రజా జ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంగళవారం వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో జనసేన పార్టీ వ్యవస్థాపకులు హీరో కొణిదల పవన్ కళ్యాణ్ పిఠాపురం ఎమ్మెల్యే గా అత్యధిక మెజార్టీ సాధించి గెలిచిన సందర్భంగా జమ్మికుంట పట్టణం లో జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ అభిమానులు సంబరాలు చేసుకున్నారు... ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి తో కూటమిగా ఏర్పడి జనసేన పార్టీ పోటీ చేసిన 21 స్థానాల్లో భారీ మెజార్టీతో గెలివడం పట్ల సంతోషం వ్యక్త పరిచారు..ఈ కార్యక్రమంలో పారందుల క్రాంతికుమార్, ఎల్కాపెల్లి శివ, బైరగోని అరవింద్ గౌడ్, జంపాల పవన్, మేకల మహేందర్, చందు, అఖిల్, అయోధ్య, సురేష్,తప్పేట శ్రావణ్ కుమార్, చిట్టిమల్ల కిరణ్, కత్తి సురేష్, ఈదునూరి అజయ్,తదితరులు పాల్గొన్నారు.

## కెసిఆర్ రికార్డులని బ్రేక్....(మొదటిపేజీ తరువాయి)



నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అత్యధిక ఓట్లు రాగా ఎమ్మెల్యేగా కౌశిక్ రెడ్డి గెలిచింది విధితమే. అయితే అదే ఊపు అనతి కాలంలోనే కోల్పోవడం, పార్లమెంటు ఎన్నికల్లో మూడవ స్థానానికి పడిపోవడం పలువురిని ఆలోచింపజేస్తుంది. నియోజకవర్గంలో పోలైన ఓట్లు 1,84,170 కాగా ఇందులో కాంగ్రెస్ 50,306, బీజేపీకి 73,280, బిఆర్ఎస్ కు 47,379 ఓట్లు పోలయ్యాయి. అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి కౌశిక్ రెడ్డికి మెజార్టీ ఓట్లు పడగా ఆ ఎన్నికలు జరిగిన నాలుగు నెలలకే ఆ ఓటు బ్యాంకు కాస్త కరిగిపోవడానికి కారణమేమిటో ఎవరికి అంతు చిక్కడం లేదు. గత ఎన్నికల్లో రెండో స్థానానికి పరిమితమైన బిజెపి.. పార్లమెంట్ ఎన్నికల్లో మొదటి స్థానానికి చేరుకోవడం మూడవ స్థానంలో ఉన్న కాంగ్రెస్ రెండవ స్థానానికి చేరుకోవడం, మొదటి స్థానంలో ఉన్న బిఆర్ఎస్ మూడో స్థానానికి చేరుకోవడం పలువురుని విస్మయానికి గురిచేస్తుంది. దీనంతటికీ కారణం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీకి పెద్దదిక్కు అయిన ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కారణమంటూ పలువురు బాహటంగానే విమర్శిస్తున్నారు. ఏది ఏమైనా నాలుగు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి మెజార్టీ ఓట్లు రాగా పార్లమెంట్ ఎన్నికల్లో 4 నెలలకే మెజార్టీ ఓట్లు తగ్గడానికి కారణం ఇక్కడి నాయకుల, కార్యకర్తల తీరేనని పలువురు బాహటంగా విమర్శిస్తున్నారు. ఏదిఏమైనాప్పటికీ హుజురాబాద్ నియోజకవర్గంలో బిజెపి, కాంగ్రెస్ పార్టీలు అసెంబ్లీ ఎన్నికల కన్నా పార్లమెంట్ ఎన్నికల్లో పుంజుకొని ఓటు బ్యాంకును పెంచుకోవడం శుభపరిణామం అని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

**బండి సంజయ్ కు సర్టిఫికెట్ అందజేత :**

మంగళవారం నిర్వహించిన పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్ లో సమీప కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిశాల రాజేందర్ రావు పై 2లక్షల20వేల631ఓట్ల భారీ మెజార్టీతో కరీంనగర్ ఎంపీ గా బండి సంజయ్ విజయం సాధించారు.. ఈ మేరకు మంగళవారం సాయంత్రం కరీంనగర్ ఎస్ ఆర్ ఆర్ కాలేజీలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సర్టిఫికెట్ ను బండి సంజయ్ కు అందజేశారు.

## పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు తీరును పరిశీలించిన సిపి

**ప్రజాజ్యోతి ప్రతినిధి పెద్దపల్లి జూన్ 04**



రామ గుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్‌జెఎన్‌టి రామగిరి లో జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ ఐపిఎస్., క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఓట్ల లెక్కింపు వేళ పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను కూడా పోలీస్ కమిషనర్ అధికారులతో పరిశీలించారు. ముఖ్యంగా బందోబస్తు విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి కనీస వసతులను ఏర్పాటు చేయాల్సిందిగా పోలీస్ కమిషనర్ అధికారులను ఆదేశించారు.

## దొంతుల లింగయ్య పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళి అర్పించిన ఎంఎల్ఎ

**ప్రజాజ్యోతి ప్రతినిధి పెద్దపల్లి జూన్ 04**



స్వర్గస్తులైన మాజీ కార్పొరేటర్ దొంతుల లింగయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి, వారి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాజీ కార్పొరేటర్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు దంతుల లింగయ్య కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు మరువలేనిది: ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గోదావరిఖని 33 డివిజన్ మాజీ కార్పొరేటర్ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ లిదొంతుల లింగయ్య ఈ రోజు సర్గాసులైన విషయం తెలుసుకొని వారి నివాసానికి రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాలవేసి తన ఆత్మ శాంతించాలని ఆ దేవుని వేడుకొని,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపి, పరామర్శించినారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్స్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## తాటి వనం దగ్ధం ఉపాధి కోల్పోనున్న గౌడ కులస్తులు



**జమ్మికుంట, జూన్4( ప్రజా జ్యోతి):**
ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామ సరిహద్దులోని తాటి వానానికి ప్రమాదవశాత్తు సాయంత్రం నిప్పంటుకుని తాటి వనం దగ్ధం ఐన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. విషయం తెలుసుకున్న గీత కార్మిక సంఘం నాయకులు సంఘటన స్థలానికి చేరుకుని పక్కనే ఉన్న ఎల్లమ్మ దేవస్థానంలోని బోరు మోటర్ ద్వారా మంటలని చల్లార్చే ప్రయత్నం చేసినప్పటికీ మంటలు అదుపు కాకపోయేసరికి ఫైర్ స్టేషన్ కి ఫోన్ చేయగా ఫైర్ సిబ్బంది వచ్చి మంటలని అదుపులోకి తీసుకున్నారు..ఈ ప్రమాదంలో సుమారు 20కల్లు నిచ్చే తాటి చెట్లు దగ్ధం అయ్యాయని దీనితో తీవ్రస్థాయిలో నష్టం వాటిల్లిందని గౌడ సంఘం అధ్యక్షులు దేశిని మహేష్ తెలిపారు..ఇట్టి విషయంలో విచారణ చేసి గీతా కార్మికులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు బొమ్మిడి తిరుపతి, పర్కాల మురళి, నాగపురి సంపత్, బొమ్మిడి సతీష్, పర్కాల తిరుపతి,అనగోని రమేష్,బాలసాని శివ, బొమ్మిడి వెంకటేష్, రమేష్, పాల్గొన్నారు..

## నేటి నుంచి ఇంటర్ పేపర్ల మూల్యాంకనం

**మొదటి విడుతలో రెండు మూల్యాంకన కేంద్రాలు**

**ఉదయం 10లోపు అధ్యాపకుల హాజరు**

**కరీంనగర్ డిఐఈఓ జగన్మోహన్ రెడ్డి**

**జమ్మికుంట, జూన్4( ప్రజా జ్యోతి):**



తెలంగాణ లో ఇటీవల ముగిసిన ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించిన జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియను నేటి నుంచి ప్రారంభం కానున్నట్లు కరీంనగర్ డిఐఈఓ జగన్మోహన్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు..ఈ సందర్భంగా డిఐఈఓ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ జూన్5 నుండి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఇంటర్ పరీక్షలకు సంబంధించిన వాల్యూవేషన్ మొదటి విడతగా కరీంనగర్ లో రెండు కేంద్రాల్లో నిర్వహిస్తున్నామని సంస్కృతం, ఇంగ్లీష్, తెలుగు జవాబు పత్రాల మూల్యాంకనం జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయం ఇండస్ట్రియల్ ఏరియా పద్మనగర్ లో ఉంటుందని, గణితం, పౌరశాస్త్రం, భౌతికశాస్త్రం, అర్థశాస్త్రం జవాబు పత్రాల మూల్యాంకనం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల డాక్టర్స్ కాలనీ లో ఏర్పాటు చేశామని తెలిపారు.. ఇంటర్మీడియట్ బోర్డు ద్వారా పేపర్ వాల్యుయేషన్ నియామక ఉత్తర్వులు పొందిన వారందరినీ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్స్ వారిని మూల్యాంకన కేంద్రానికి ఉదయం 10 గంటల లోపు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.. ఈ జవాబు పత్రాల మూల్యాంకనంలో ప్రభుత్వ, ప్రైవేటు, సాంఘిక సంక్షేమ, మహాత్మ జ్యోతిరావు పూలే, ఆదర్శ జూనియర్ కళాశాలలు, కేజీబీవీ, మైనార్టీ జూనియర్ కళాశాలలో పనిచేసే అధ్యాపకులు హాజరుకావాలని తెలిపారు..

## పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ గడ్డం వంశీ గెలుపొందిన సందర్భంగా బాణాసంచా పేల్చి ,స్వీట్ల పంపిణీ కార్యక్రమం

**ప్రజాజ్యోతి ప్రతినిధి పెద్దపల్లి జూన్ 04**



పెద్దపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడార్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈరోజు పెద్దపెల్లి జిల్లాలోని స్థానిక బస్టాండ్ సమీపంలో పెద్దపల్లి ఎంపీ కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకున్న సందర్భంగా బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కీర్తి రాజయ్య,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సర్వర్ బాయ్,పెద్దపల్లి మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అరగొండ రాజ్ కుమార్, గ్రామ సర్పంచ్ కొమ్ము శ్రీనివాస్,గుర్రాల రాజు బొడ్డుపల్లి అశోక్, డి వి ఎస్ మూర్తి ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఈర్ల ప్రవీణ్,యూత్ కాంగ్రెస్ నాయకులు నలువాల రంజిత్, ధర్మల సతీష్,అంతడుపుల ఓదెలు, రొడ్డ రామ్మూర్తి,పోతుల ప్రవీణ్, రొడ్డ దేవేందర్,రెడ్డిమల్ల రమేష్, పొగాకుల సదయ్య,బొంకూరి మల్లేష్ సాగర్ లు పాల్గొన్నారు

### గడ్డివానిపల్లి యాదవ సంఘం అధ్యక్షుని ఏకగ్రీవంగా ఎన్నిక

**అధ్యక్షుడు గడ్డి శ్రీనివాస్ యాదవ్**



**జమ్మికుంట, జూన్4(ప్రజాజ్యోతి):** ఇల్లందకుంట మండలంలోని గడ్డివానిపల్లి గ్రామంలో యాదవ కులస్తులు అందరూ కలిసి ఏకగ్రీవంగా గడ్డి శ్రీనివాస్ యాదవ్ ని అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.. ఈ సందర్భంగా గడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ యాదవ కులస్తులు అందరూ తనపై నమ్మకంతో అధ్యక్షుడు గా ఎన్నుకున్న సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.. యాదవ కుల సంఘ అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని దీనితో మరింత బాధ్యత పెరిగిందని అన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు

### ఎస్సై శ్రావణ్ కుమార్




**సుల్తానాబాద్ జూన్ 4 (ప్రజా జ్యోతి)**

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పకడ్బందీగా చర్యలు తీసుకుంటామని ఎస్సై శ్రావణ్ కుమార్ అన్నారు ఇటీవలే సుల్తానాబాద్ పట్టణంలో లారీ బీభత్సంతో ఒకరు మృతి చెందగా మరొకరు హాస్పటల్లో చికిత్స పొందుతున్న విషయం మనందరికీ తెలిసిందే రోడ్డు ప్రమాదాలను అరికట్టే విధంగా మంగళవారం ప్రమాదాలు జరిగే స్పాట్లను గుర్తించి నివారణ చర్యలు చేపట్టారు వాహనాలు వేగం నియంత్రణకు దుబ్బపల్లె నుండి చిన్నకల్వల వరకు ప్రమాదాలు జరిగే స్పాట్ ను గుర్తించి బార్కెట్స్ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఎస్సై శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించే విధంగా చర్యలు చేపడతామనిస్సీడు నియంత్రణ కోసం మలుపుల దగ్గర సూచికలు, రేడియం స్టిక్కర్లతో బోర్డులు, బ్లింకింగ్ లైట్స్ ఫ్లెక్సీ లు ఏర్పాటు చేస్తామని రహదారిపై వాహనాలు నిలిపి ఉండడం వల్ల ప్రమాదాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉన్నందున నియంత్రణకు పెట్రోలింగ్ నిర్వహిస్తూ రోడ్డుపై ఎలాంటి వాహనాలు నిలవకుండా చర్యలు తీసుకుంటామని అలాగే రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యాపారులకు రోడ్ సేఫ్టీ వాట్సప్ గ్రూప్ క్రియేట్ చేయడం జరిగిందని ఇలాంటి ప్రమాదం జరిగిన వెంటనే గ్రూప్ తెలియజేస్తే తక్షణమే ప్రమాదం జరిగిన సంఘటనకు పోలీస్ సిబ్బంది చేరుకుంటారని అలాగే రోడ్డుకు ఇరువైపులున్న సీసీ కెమెరాలు పునరుద్ధికి చర్యలు చేపడుతున్నామని తెలియజేశారు

# గుండా తిరుపతయ్య మృతి వైశ్య సమాజానికి తీరని లోటు

### కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగళి రమేష్

**జమ్మికుంట,జూన్ 4 (ప్రజాజ్యోతి):** జమ్మికుంట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గుండా తిరుపతయ్య ఆకస్మిక మృతి ఆ కుటుంబానికి ఆర్యవైశ్య సమాజానికి తీరని లోటు అని కరీంనగర్ కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ అన్నారు. సోమవారం గుండెపోటుతో ఆకస్మిక మృతి చెందిన గుండా తిరుపతయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన పింగళి రమేష్ ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి నివాళు లు అర్పించారు.. పింగళి రమేష్ మాట్లాడుతూ, ఆర్యవైశ్య కుటుంబంలో పుట్టి ఉన్నత విలువలు గల మనిషిగా అందరితోనూ అందరివాడుగా ఉంటూ ఎవరికి ఏ కష్టం వచ్చినా నేను ఉన్నాను అంటూ వచ్చి అడగకముందే తనకు తోచిన సహాయం చేస్తూ



మంచి మనిషిగా పేరు తెచ్చుకున్న తిరుపతయ్య ప్రస్థానం ఈ విధంగా ముగిసిపోవడం బాధగా ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.. చిన్న పెద్ద కులం మతం అన్న తేడాలు లేకుండా అందరితో నవ్వుతూ మాట్లాడుతూ ప్రతి ఒక్కరిని పేరుతో పిలుస్తూ పార్టీలకు అతీతంగా ఆయన తన సేవలను అందించారు. సుమారు 76 సంవత్సరాల వయసులో కూడా ఇప్పటికీ శుభ కార్యమైన, అశుభ కార్యమైన తనకు తెలిసిందంటే చాలు అక్కడకు వెళ్లి ఆ కుటుంబానికి అండగా నిలబడి ఆ ఇంటికి పెద్దదిక్కుల వారి సమస్యకు పరిష్కారం చెప్పి తన వంతు సహాయ సహకారాలు అందించి పట్టణంలో అందరి వాడుగా పేరు తెచ్చుకున్న గొప్ప వ్యక్తి గుండా తిరుపతయ్య అని రమేష్ కొనియాడారు.

# హుజురాబాద్ నియోజకవర్గంలో తన మార్క్ చూపిన వొడితల ప్రణవ్

**- కార్యకర్తల సమన్వయం తో 50306 ఓట్లు - భవిష్యత్తు లో ప్రజలతో మరింత మమేకం**

**- తమపై నమ్మకం తో ఓట్లు వేసిన ప్రజలకు ధన్యవాదాలు - నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్**

**జమ్మికుంట, జూన్4( ప్రజా జ్యోతి):** కరీంనగర్ పార్లమెంటు ఎన్నికల ఫలితాలలో హుజురాబాద్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ తనదైన మార్పుతో 50 వేల 306ఓట్లు సాధించారు.. మంగళవారం నియోజకవర్గ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ మాట్లాడుతూ గత నాలుగు నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి,ఆలస్యంగా టికెట్ ఇచ్చినప్పటికీ తనదైన శైలిలో నియోజకవర్గంలోని గ్రామాల్లో ప్రచారం చేసి బడా లీడర్ల సహాయం లేకుండా కేవలం కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న కార్యకర్తలను మమేకం చేసుకొని 53వేల ఓట్ల పైగా సాధించి, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి,మాజీ మంత్రి ఈటల రాజేందర్ కి గట్టి పోటీని ఇచ్చానని తెలిపారు...అయినప్పటికీ వొడితల ప్రణవ్ క్రేజ్ ఏం లేదని కేవలం కాంగ్రెస్ హవా తోనే ఈ మాత్రం ఓట్లు వచ్చాయని కొంతమంది నాయకులు ఎద్దేవా చేశారని కానీ ఇప్పుడు వచ్చిన ఫలితాలు తను నియోజకవర్గంలో విస్తృతంగా



పర్యటనలు చేస్తూ కాంగ్రెస్ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నింపుతూ సమిష్టి కృషితో పట్టు సాధించి 15 రోజుల సమయంలో ఎన్నికల ప్రచారంలో ప్రభంజనం సృష్టించామని అన్నారు..పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిశాల రాజేందర్ రావు కి 50 వేల306 ఓట్ల తో హుజురాబాద్ నియోజకవర్గం లో మరోసారి కాంగ్రెస్ పార్టీ పట్టు సాధించిందని అన్నారు..రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని హుజురాబాద్ నియోజకవర్గంలో మరింత పటిష్టంగా ఉండేలా కృషి చేస్తానని, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వము అందజేస్తున్న పథకాలన్నింటినీ ఇంటింటికి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ అంటే పేదలు కలలు కన్నా పార్టీ అని నమ్మకం కుదిరేలా పనిచేస్తానని ఆయన తెలిపారు...రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ పూర్తిగా పట్టు సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. హుజురాబాద్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ పై, తన పై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు..